


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 26 ఆగస్టు 2025 5పేజీలు




# ధర్మోరలో ఇద్దరి వ్యక్తుల హత్య

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం ధర్మోర గ్రామంలో ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు.నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం నిజామాబాద్ గౌతమ్ నగర్ కు చెందిన జీలకర్ర ప్రసాద్ తన స్నేహితుడు రమేష్ ఆదివారం అర్ధరాత్రి ధర్మోర గ్రామానికి ప్రసాద్ కు పరిచయం ఉన్న మహిళ ఇంటికి వెళ్లారు.మహిళ సంబంధీకులు అయిన నడ్పి గంగాధర్,సాయిలు తండ్రి కొడుకుతో ప్రసాద్‌కు మధ్య గొడవ జరిగింది.దీన్ని దృష్టిలో ఉంచుకొని అర్ధరాత్రి ప్రసాద్,తన స్నేహితుడైన రమేష్‌తో దాడికి వచ్చాడు.దీంతో రాడ్లు,కట్టెలతో పరస్పరం దాడులు చేసుకున్నారు.ఈ దాడిలో ప్రసాద్ అక్కడికక్కడే మరణించాడు.తన స్నేహితుడైన రమేష్‌ను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు.ఘటన స్థలాన్ని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ పరిశీలించారు.పోస్ట్ మార్టం నిమిత్తం బాడీలను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇద్దరి వ్యక్తుల హత్యకు కారకులైన తండ్రి కొడుకుపై కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించినట్లు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.







## పారిశుధ్య కార్మికుల

# భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



అనునిత్యం ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమై ఉండే పారిశుధ్య కార్మికుల భద్రతా, సంక్షేమానికి ప్రాధ్యాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీ సమావేశం జరిగింది. పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఆయా శాఖల ద్వారా పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, ప్రయోజనాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, 1993 నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రజిత కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవడం జరుగుతోందని అన్నారు. జిల్లాలోని నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపా లిటీలు, 545 గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య కార్మికులు ఇంటింటి చెత్తను సేకరించి, వాహనాల ద్వారా డంప్ యార్డులకు తరలిస్తున్నారని అన్నారు. కాగా, సఫాయి కర్మచారీలు, పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేయడంతో పాటు అర్హులైన వారి పిల్లలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ అమలయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికులు మరణిస్తే బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందేలా చొరవ చూపాలన్నారు.మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని, బీమా సౌకర్యం, పీ.ఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు వర్తించేలా చూడాలన్నారు. సఫాయి కర్మచారీలు అందరూ ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రవిబాబు, సీ.పీ.ఓ రతన్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజీలో మహా సుదర్శన యాగం

## - పాల్గొన్న పోచారం, కాసుల.

**సూర్య బాన్సువాడ రూరల్**



త్వరలో ప్రారంభం కానున్న బాన్సువాడ బి.ఎస్.సి.నర్సింగ్ కాలేజీ ప్రాంగణంలో సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో మహా సుదర్శన యాగం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం పుణ్యా వచనంతో ప్రారంభమైన ఈ యాగంలో శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించబడింది.అనంతరం హెూమగుండం వద్ద గణపతి, కలశపూజ,కంకణధారణ, నవగ్రహ పూజలతో పాటు మహా సుదర్శన యాగం సక్రమంగా పూర్తయింది.చివరగా పూర్ణాహుతి నిర్వహించ గా,భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.మహా యాగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహా దారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అదే విధంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో త్వరలో ప్రారంభం కానున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగి న మహా సుదర్శన యాగంలోనూ పోచారం శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నా రు.కార్యక్రమంలో బాన్సువాడ, నసురుల్లాబాద్ మండలాల నాయకులు,ప్రజా ప్రతినిధులు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థినిలు,కళాశాల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య బిక్కనూర్**

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. సోమవారం మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెంవేర్చిందని, ఇచ్చిన హామీలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఏపీఎం సాయిలు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల విజయ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మీనా దుర్గ బాబు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు .



## ప్రజావాణి దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి శనివారంలోగా వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలక్టరేట్లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 92 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కారక్రమం పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 26 ఆగస్టు 2025

# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- ఉపాధ్యక్షుడిగా పెషెట్టి లక్ష్మి నారాయణ, - ప్రధాన కార్యదర్శిగా గౌల పల్లి మల్లేష్**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న సంఘం భవనంలో అన్ని గ్రామాల నుండి మున్నూరు కాపులు సాతెల్లి బేస్ లోని సంఘ భవనంలో సమావేశమై మున్నూరు కాపు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు ఉపాధ్యక్షుడిగా (కళ్యాణి) గ్రామానికి చెందిన పెషెట్టి లక్ష్మీనా





రాయణ ను, (వెంకటాపూర్) గ్రామానికి చెందిన గౌలపల్లి మల్లేష్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకు న్నట్లు ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు గాదె తిరు పతి తెలిపారు.గత రెండు నెలల క్రితం ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడని ఎన్నుకోగా మిగతా కార్యవ ర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఉపాధ్యక్షులుగా పెశెట్టి లక్ష్మీనారాయణ, పట్లోళ్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా గౌలపల్లి మల్లేశం, జాయింట్ సెక్రెటరీ లుగా పటేల్ లక్ష్మణ్,( ఎల్లారెడ్డి) బిట్ల రవి, (సోమార్ పేట్) నాగం దేవేందర్ (దేవుని పల్లి) పోలీస్ నాగరాజు (అడవి లింగాల) బొల్లు రాజు, మామిడి రాములు, (లిం గారెడ్డి పేట్) కోశాధికారిగా మైదపు శ్రీనివాసులు, (కళ్యాణి) కార్యవర్గ సభ్యులుగా సల్ల రామచం దర్,(ఎల్లారెడ్డి) మంద్రు అంజయ్య (ఎల్లారెడ్డి), రాజన్న గారి నారాయణ, (లింగా రెడ్డిపేట్) యమ సిద్ధి రాములు,(కళ్యాణి) ఎర్ర సాయిలు,( రత్నాపూర్) సలహాదారులుగా గాదె సత్తయ్య, (ఎల్లారెడ్డి) మెరుగు అంజయ్య, (లింగారెడ్డి పేట్) పట్లోళ్ల శ్రీనివాస్, (ఆజామాబాద్) గొలి వసంతం, ( తిమ్మారెడ్డి) నక్క గంగాధర్, (వెల్లుట్ల) మామిడి రమేష్,(లింగారెడ్డిపేట్) యూత్ అధ్యక్షులుగా పడమటి దయాకర్,(అడవి లింగాల) ప్రధాన కార్యదర్శిగా నాగం ఆదిత్య(దేవునిపల్లి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న కమిషన్ ను వెంటనే చెల్లించాలి

**సూర్య- బిక్కనూర్**



రేషన్ డీలర్లకు చెల్లించాల్సిన 5 నెలల కమిషన్ బకా యిలను వెంటనే చెల్లిం చాలని మండల రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు తాటిపల్లి చంద్రం ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు నెలల బకాయిలతో పాటు, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లకు నెలకు 5 వేల రూపాయల పారితోషికాన్ని అందజేయాలని కోరుతూ సోమవారం ఎమ్మార్వో సునీత దేవికి వినతి పత్రం సమర్పించారు. రేషన్ డీలర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, డీలర్లు సామల భరత్ కుమార్, కర్నాల శ్రీనివాస్, నరసింగరావు, జగదీశ్వర్, యాస రమేష్ రెడ్డి, గూడెపు మల్లేశం, పాపయ్య, వెంకటేశం, భాస్కర్ రెడ్డి, పోచయ్య, లక్ష్మీనారాయణ, గటిక శీను, మండల రేషన్ డీలర్లు ఉన్నారు

## నీట మునిగి పాడైన సోయా పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**- పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచనా వేయాలని సూచన**

**సూర్య బోధన్ రూరల్**



ఇటీవల కురిసిన భారీ వర్షలకు మంజీరా నది ఉధృతంగా ప్రవహి ంచింది ఈ నేపథ్యంలో సాలూర మండలం మంజీర పరిహార ప్రాంతంలోని సోయా పంట నీట మునిగి పంటలు పాడయ్యాయి. ఈ సందర్భంగా బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఖాజాపూర్ గ్రామంలో నీట మునిగి పాడైన సోయా పంటలను స్థానిక బోధన్ రూరల్ పోలీసుల వాహనంలో వెళ్లి పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ అధికా రులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతానికి దాదాపుగా హున్సా, ఖాజాపూర్, సాలూర గ్రామాలలో 280 ఎకరాల సోయా పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాధికారులు గుర్తించారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దని పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు వ్యవసాయ అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంకిరెడ్డి రాజారెడ్డి, ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బీన్ హందన్, సాలూర తహసిల్దార్ శశిభూషణ్, సాలూర మండల వ్యవసాయ అధికారి శ్వేత, డి సి సి డెలిగేట్ గంగా శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిల శంకర్, సొసైటీ చైర్మన్లు మందర్న రవి, అల్లే జనార్ధన్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, శంకర్, అల్లే రమేష్, ఖాజాపూర్ అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్, సమ్మె శంకర్, ఇరాయప్ప, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య బోధన్ రూరల్**



సాలూర మండల కేంద్రంలో గ్రంథాల యాన్ని, సిఎస్సి కేంద్రాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభిం చారు. విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం ప్రతి మండలం లో గ్రంథాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా నూతనంగా ఏర్పాటు అయిన సాలూర మండలంలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు గ్రంథాల య చైర్మన్ అంతిరెడ్డి రాజి రెడ్డి గతం స్థల పరిశీలన చేశారు గ్రంథాలయ నిర్మాణానికి 30 లక్షల వరకు నిధులను సైతం సమకూర్చారు. నూతన గ్రంథాలయ నిర్మాణానికి సమయం పడుతుంది కావున అప్పటి వరకు గ్రంథాలయాన్ని నూతన నిర్మించిన సహకార సంఘ మడిగే లో ఏర్పాటు చేసారు. దీనిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు సోమవా రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలో పోటీ పడేందుకు వీలుగా ఈ గ్రంథాలయ ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మైనారిటీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, DCC డెలిగేట్ గంగా శంకర్, సొసైట్ చైర్మన్ అల్లే జనార్ధర్ కాంగ్రెస్ నాయకులు ఇల్తెం శంకర్, అల్లే రమేష్, పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



వినాయక చవితి ఉత్స వాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఎస్సై ఆంజనేయులు చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తయారుచేసిన మట్టి వినాయక ప్రతి మలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలలో భజన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా మండప నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాల న్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసిన భారతి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది రాజబాబు గౌడ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాటిపాముల లింబాద్రి, సిద్దా గౌడ్, మల్లేశం, కిరాణా వర్తక అసోసియేషన్ అధ్యక్షుడు గంగెల్లి మధుసూదన్, నాయకులు అశోక్, నాగరాజు, భారతి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## సారంగాపూర్ బీడీ కళాశాలలో హరితహారం

**సూర్య ఇందూర్**




తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాలలో ఈరోజు అనగా 25 ఆగస్టు 2025 నాడు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది చత్రపతి తో కలిసి కాలేజీ ప్రాంతంలో మొక్కలను నాటడం జరిగింది అనంతరం సహా పంక్తి భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బీఈడీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవీందర్, కోఆర్డినేటర్ డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, డాక్టర్ ఆర్ కరుణాకర్, సువర్చల, పోలపల్లి శ్రీకాంత్, హరిత, నరేందర్, సెయింట్ థామస్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ %ఽ% ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ అశోక్ రోడే, శశికాంత్, బాలు, ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యువనేత సిరివెసు సంతోష్ కురుమ

**సూర్య బోధన్**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎస్పీ పార్టీ జిల్లా కార్యాలయంలో బోధన్ నియోజకవర్గానికి చెందిన యువనేత సిరివెసు సంతోష్ కురుమను బిఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ నిషాని రాంచంద్రం, రాష్ట్ర కార్యదర్శి గైని గంగా ధర్, రాష్ట్ర ఈసీ మెంబెర్ నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు సింగడే పాండు ఆధ్వర్యంలో బిఎస్పీ ఖండువ వేసి పార్టీలో ఆహ్వానించారు.ఈ సందర్బంగా సంతోష్ కురుమ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) తోనే సాధ్యమని విశ్వశిస్తూ పార్టీలో చేరడం జరిగిందని,బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీల రాజ్యం రావడమే ధ్యేయంగా మన్యవార్ కాన్షిరాం అడుగుజాడల్లో బిఎస్పీ పార్టీ అధ్యక్షురాలు బెహన్ జీ మాయావతి ఆదేశాలతో గ్రామగ్రామాన పార్టీ విస్తరణకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నీరడి రవి, బిఎస్పీ నాయకులు రెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పనుల జాతరతో

**- అభివృద్ధి పథంలో పల్లెలు**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో ప్రజా పాల నాల్లో భాగం గా గ్రామ గ్రామాన పనుల జాతర తో పల్లెలు అభివృద్ధి చెందుతున్నా యని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. సోమవారం మండల ంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ, నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లా డుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దోపిడి తప్ప అభివృద్ధి ఊసే లేదని, గ్రామాల్లో ఉన్న సమస్యలు చెప్పుకుందామంటే నాయకుల జాడే కనపడ లేదని, ఎవరైనా సమస్యలు చెప్పుకుందామంటే లంచాలతో పనులు బెదిరిం పులతో సమాధానం చెప్పేవారన్నారు.బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరా ల్లో ఒక్క రేషన్ కార్డు రాలేదని, పేదలకు ఇల్లు రాలేదని, బిఆర్ఎస్ నాయకులు మాత్రంలక్షాధికారులయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, గ్రామ మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మీనా దుర్గా బాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**- సబ్ కలెక్టర్ కిరణ్మయి.**

**సూర్య బాన్సువాడ**

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. సోమవారం బాన్సువాడలో శాంతి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఊరూరా,కాలనీ వారీగా ఏర్పాటయ్యే మండపాలలో శాంతి భద్రతలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, పోలీసులు సూచించే మార్గదర్శకాలు పాటించాలన్నారు. పండుగలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను జరుపుకోవాలని పేర్కొన్నారు.



మండపాల ఏర్పాటు, మైక్ ల వినియోగం, నిమజ్జన కార్యక్రమాల విషయంలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు .శబ్ద కాలుష్యం, పర్యావరణ కాలుష్యం లేకుండా ఉత్సవాలను జరుపుకోవాలని, నిమజ్జన సమయంలో ట్రాఫిక్ అంతరాయాలు రాకుండా పోలీసులు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో అనవసరంగా మైకుల వాడకాన్ని నివారించాలని సూచించారు.అన్ని మతాల వారందరూ సహకారం అందిస్తే పండుగలు విజయవంతంగా జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి విట్టల్ రెడ్డి, సీఐ లు అశోక్, తిరుపతయ్య, మండపాలనిర్వాహ కులు తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా కుటుంబానికి రక్షణ కవచం లాంటిది

**- ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

జీవిత బీమా కలిగి ఉండడం కుటుంబానికి రక్షణ కవచం లాంటిదని విఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మహాలక్ష్మి కాలనీలో గల కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ ఏజెంట్ల రిక్రూట్మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం జీవిత బీమా కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత జీవన విధానంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొని ఉన్నాయని అన్నారు. చిన్న పార్టీ రోగం వస్తే చాలు లక్షల్లో



ఖర్చవుతుంది. అలాంటప్పుడు బీమా ద్వారా అనేక రకాల సౌకర్యాలు పొందుకొని అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం జీవిత బీమా సౌకర్యం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా టాటా ఇన్సూరెన్స్ ఏజెంట్ల రిక్రూట్మెంట్ లో యువకులతో పాటు యువతులు రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు తమ కాళ్ళ మీద తాను నిలబడడానికి ఇలాంటి అవకాశాలు ఉపయోగ పడతాయన్నారు. సమాజంలో ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పన చాలా తక్కువగా ఉన్నాయని అందువల్ల ఇలాంటి సంస్థలలో పనిచేసి తమ సత్తా చాటుకోవాలని సూచించారు. కష్టమర్లకు బీమా అవశ్యకత పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తే తప్పనిసరిగా పాలసీ తీసుకుంటారని అన్నారు. టాటా సంస్థ ప్రతినిధులు ఏజెంట్లకు మంచి మెలుకువలు నేర్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టాటా సంస్థ హెడ్ లు నవీన్, సతీష్ ల ఆధ్వర్యంలో రాజశేఖర్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరుగు సురేష్ డిష్ రాంప్రసాద్ సడక్ ప్రమోద్ కొండి రామచందర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ ఆధ్వర్యంలో ఎనర్జీ డ్రింక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ విద్యార్థులను



ఉద్దేశించి మాట్లాడారు. సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ ను అందజే యడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, భవిష్యత్తులో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని సూచించారు. అలాగే క్రీడల పై కూడా పట్టు సాధించి, ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు పేరు తెచ్చి పెట్టాలన్నారు. చిన్ననాటి నుండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. అప్పుడే సమాజంలో పేరు ప్రఖ్యాతలు సాధించడమే కాకుండా తమ బంగా రు భవిష్యత్తుకు బాటలు వేసిన వాళ్ళు అవుతారన్నారు. ప్రతి విద్యార్థిలో పట్టుదల, శ్రద్ధ, ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి అవకాశం ఉంటు ందన్నారు. ఇప్పటినుండి ఒక టార్గెట్ పెట్టుకొని, నేను సాధించగలను అనే లక్ష్యంతో ముందుకు వెళితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. అప్పుడు తల్లిద ండ్రులు ఆశించిన, కోరుకున్న కలను నిజం చేసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ భోగ ఆనంద్, క్లబ్ కార్యదర్శి నిమ్మ రాజన్న, క్లబ్ సభ్యులు వాంకారి శ్రీనివాస్, సామ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కు రేషన్ డీలర్ల వినతి పత్రం అందజేత

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం ఎమ్మార్వో జానకి కి వినతి పత్రం సమర్పించారు. గత ఐదు నెలలుగా తమ కమిషన్ రాకపోవడం వల్ల



డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షులు బాలరాజు రెడ్డి ఆధ్వర్యంలో, ముంతాజ్, నాయిని శ్రీనివాస్, దుర్గాప్రసాద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తమ సమస్యను వెంటనే పరిష్కరించి బకాయిలను విడుదల చేయాలని డీలర్లు విజ్ఞప్తి చేశారు.

## సంగంలో మెగా హెల్త్ క్యాంప్

**సూర్య నసురుల్లాబాద్**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామంలో సోమవారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, NRI కోనేరు శశాంక్ సహకారంతో ఉచిత "మెగా హెల్త్ క్యాంప్" ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్



వైద్యుల పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, మాజీ ఎంపీపీ పాల్య విటల్ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమని, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినంద నీయమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి సంగంగ్రామంతో పాటు చుట్టుపక్కల పల్లెల నుండి వృద్ధులు,మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్యులు ప్రజలకు వివిధ రకాల వ్యాధులపై పరీక్షలు నిర్వహించి,తగిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కోనేరు ట్రస్ట్ నిర్వాహకులు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమా లను మరింత విస్తృత స్థాయిలో చేపడతామని తెలిపారు.కార్యక్ర మంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అభిమాన నాయకుడు జన్మదినం సందర్భంగా భోజన పొట్లాలు అందజేసిన నాయకుడు

**సూర్య. బీర్కూర్**


బీర్కూరు మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు బీరుగొండ తన అభిమాన నాయకుడు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా పేదలకు భోజనం పొట్లాలను అందజేసి తన



ఉదారతను చాటుకున్నాడు. తమ అభిమాన నాయకుడు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు సేవ చేస్తూ తన రాజకీయ జీవితములో మరెన్నో పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## నూతన బస్టాండ్ నిర్మించాలి

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థలో చేరుకున్నం దున నూతన భవనాన్ని నిర్మించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలని సోమవారం డిపో మేనేజర్ సరితా దేవికి బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరిందని,పాత భవనాన్ని కూల్చివేసి నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని కోరారు. బాన్సువాడ బస్టాండుకు ప్రయాణికుల రద్దీ ఎక్కువ కావడంతో బస్టాండ్ లో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బాన్సువాడ పట్టణ శివారులో మరో నూతన బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించా లని కోరారు. బస్టాండుకు మరమ్మతులు చేపడుతున్నామని త్వరలో పూర్తి అవుతాయని డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి రాజు, గజ్జల మహేష్, రామకృష్ణ,కొండని గంగారం,నాగరాజు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**సూర్య వేల్పూర్**

లక్కోర గ్రామనికి జాతీయ ఆరోగ్య పథకం ద్వారా 20 లక్షల రూపాయలు విలువ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు కాగా ఇట్టి పనులను వేల్పూర్



తాహసిల్దార్ శ్రీకాంత్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రమేష్ మాట్లాడుతూ ప్రజలకు వైద్యం మరింత చేరువయ్యేలా ఈ కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని అన్నారు. లక్కోర గ్రామానికి ప్రజలు మంజూర అయినందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్ర మంలో మండల వైద్యాధికారిని వీణ, మండలాభివృద్ధి అధికారి బాలకిషన్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాధ్యులు భాగ్య, ఇంజనీరు శ్రీనివాస్, పంచా యతీ కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆత్మరామ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీధర్, వేల్పూర్ పిఎసిఎస్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మండల బీసీ అధ్యక్షులు రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి బీఆర్ ఎస్ నేతల ప్రత్యేక పూజలు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

పోచారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి సోమవారం మండల మాజీ జడ్పీటీసి మనోహర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు



భారీగా కురిసి పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండినందున మాజీ జడ్పీటీసి మనోహర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి తమ మొక్కును తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురిసి ప్రాజెక్టు నిండాలని జూన్ మాసంలో మనోహర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్టు నిండాలని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయడం, వర్షాలు కురిసి ప్రాజెక్టు నిండిన అనంతరం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. దీనిలో భాగంగానే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో ఆయన మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు దుర్గారెడ్డి, రాజిరెడ్డి, హన్మంత్ రెడ్డి, మోతే శ్రీనివాస్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ ,వంశీ కృష్ణ గౌడ్, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన జిల్లా మాజీ రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు

**సూర్య బాన్సువాడ రూరల్**

మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అద్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కామారెడ్డి జిల్లా మాజీ రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు బాన్సువాడకు చెందిన డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. బాన్సువాడ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని



కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులపై చర్చించారు. కాగా దుద్దాల అంజిరెడ్డి రాష్ట్ర వ్యవసాయసలహాదా రులు బాన్సువాడ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితు డు. పోచారం కోటరీలో ముఖ్యుడు. అంజిరెడ్డి పార్టీని వీడడంపై చర్చనీయాంశమైంది. మాజీ మంత్రితో పాటు పార్టీ సీనియర్ నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్ తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో వరల్డ్ ఐకాన్ అవార్డును అందుకున్న డాక్టర్ ఇట్టం రవీంద్ర మోహన్

**- అభినందనలు తెలియజేసిన జిల్లా ప్రముఖులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఢిల్లీలో నిర్వహించిన అర్చేవ్స్ ఫౌండేషన్ ఐక్య వెటర్నస్ గ్లోబల్ సెంటర్స్ తో పాటు కైట్స్ క్రాఫ్ట్ ప్రొడక్షన్ వారు నిర్వహించిన వరల్డ్ ఐకాన్ అవార్డ్స్ లో కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సూపర్డెంట్ ఇట్టం రవీంద్ర మోహన్ కు బెస్ట్ మోస్ట్ కంపెన్యర్ సర్జన్ గా అవార్డును చీఫ్ గెస్ట్ సైనా నెవాల్ (బ్యాడ్మింటన్ ప్లేయర్ ) అలిమ్ తహసియా, వరల్డ్ మరియన్ (ఇట్రన్ ) అంబాసిడర్, ఆఫ్రికన్ గ్రూప్ ఆఫ్ హెడ్సాఫ్ మిషన్ ఇన్ ఇండియా సెనిటోరియా ట్రేడ్ కౌన్సిల్ కమిషనర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు ఈ అవార్డు రావడంతో ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు కామారెడ్డి జిల్లాలోని హాస్పిటల్స్ కు చెందిన డాక్టర్లు శు భాకాంక్షలు తెలియజేశారు

## జూదరుల అరెస్ట్

**-జూదమాడి జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**-ఎస్సై లింగంపేట్**

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని సజ్జన్పల్లి గ్రామ శివారులో ఆదివారం రాత్రి జూదం ఆడే స్థావరంపై ఎస్సై దీపక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పక్క సమాచారం మేరకు జూద స్తావరాన్ని గుర్తించి పోలీస్ సిబ్బందితో వెళ్లి ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. వారి నుంచి 3220 రూపాయల నగదుతో పాటు నాలుగు చరవాణిలు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదమాడి తమ జీవితాలను నాశనం చేసుకోని కుటుం బాలను ఆర్థికంగా చిన్నభిన్నం చేయొద్దని వారికి సూచించారు.

## పవర్ ట్రాన్సార్మర్ ప్రారంభించిన ఆర్మూర్ డిఈ


**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నూతన పవర్ ట్రాన్సార్మర్ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్సార్మర్ ను సోమవారం ఆపరేషన్ ఆర్మూర్ డి ఈ పీవీ రాజేశ్వర్ రావు ప్రారంభిం చారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి 3.15 ఎంవిఏ స్థానంలో 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని డిఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ఆర్మూర్ డిఈ పీవీ రాజేశ్వర్ రావు, ఎం.ఆర్.టి డిఈ డి. వెంకట్ రమణ, పెర్కిట్ ఏడిఈ శ్రీనివాస్ , ఎంఆర్టీ ఏడిఈ నట్రాజ్, బాల్కొండ ఏఈ ఎస్ .కిషన్, సబ్ ఇంజనీర్ మహేష్, ఎస్ఎల్ఐ కె.సుందర్ రావు, ఎల్ఐ టీ. నరసయ్య, లైన్మెన్ లు మల్లేష్, నవీన్, సంతోష్, లక్ష్మణ్, సత్యం, గణపతి, రమేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ జీవితం నేటి యువ నాయకులకు ఆదర్శం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జీవితం నేటి యువ నాయకులకు ఆదర్శ మని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. సోమవారం షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 45 సంవత్సరాల తన రాజ కీయ జీవితంలో ఒకే పార్టీలో ఉంటూ అంచెలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయి నేతగా షబ్బీర్ అలీ ఎదిగాడని, అతని అడుగుజాడలలో నేటి రాజ కీయ నాయకులు నడువాలని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీలోని కొనసాగడం ఆదర్శమన్నారు. షబ్బీర్ అలీ అడుగుజాడల్లో నడవడం తమ అదృష్టం అన్నారు. ఈ కార్యక్ర మంలో బిక్కనూర్ సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, జంగంపల్లి సొసైటీ చైర్మన్ సిద్ధిరాములు, దోమకొండ సొసైటీ చైర్మన్ నాగరాజు రెడ్డి, బీబీపేట్ సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాచారెడ్డి సొసైటీ చైర్మన్ పోల్ చంద్ ఉన్నారు

### గురుకుల పాఠశాలను సందర్శించి, కిచెన్ షెడ్ పరిశీలించి గురుకుల విద్యార్థులతో సరదాగా కబడ్డీ ఆడిన ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**సూర్యఎల్లారెడ్డి.**



.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర గురు కుల పాఠశాలను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి సోమవారం సాయ ంత్రం సందర్శించి విద్యార్థుల తో సరదాగా కబడ్డీ ఆటల పోటీలలో పాల్గొని పాఠశాల విద్యార్థులను ఉత్తేజపరిచారు , విద్యార్థులతో మాట్లాడు తూ క్రీడల వల్ల మానసిక ఉత్సా హం, కలుగుతుందని ఆయన అన్నారు అనంతరం పాఠ శాల ఆవరణ ను పరిశీలించారు, కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు కు సూచించారు.

## మధ్యాహ్న భోజనం వికటించి 28 మంది విద్యార్థులకు అస్వస్థత

**- కామారెడ్డి జిల్లా బిచ్కుందలో సంఘటన**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకాలం రేపింది. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం షెట్లూర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్నం భోజనం వికటించింది. 28 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. బాధిత విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ సిండే పరామర్శించారు. మధ్యాహ్నం భోజనం చేశాక విద్యార్థులకు వాంతులు విరోచనాలు అయ్యాయి. నాణ్యతలేని భోజమే కారణమని తెలుస్తుంది. నిర్లక్ష్యంగా వంట చేసిన ఏజెన్సీని తొలగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

## అనుమతి లేని దాబాపై కేసు నమోదు

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని ఎటువంటి అనుమతులు లేకుండా దాబాలో మద్యపానం త్రాగడానికి అనుమతిస్తున్న శ్రీ రేణుక ఫ్యామిలీ ధాబాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. విశ్వస నీయ సమాచారం మేరకు ఆదివారం దాబా పై దాడి చేసి సోదాలు నిర్వహించి కొందరు దాబాలో నిత్యం మద్యం సేవిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనాలు డీ - మహిళకు గాయాలు

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం లోని మోతిరాం నాయక్ తండా వద్ద రెండు ద్విచక్ర వాహనాలు డీకొనడంతో ఒకరికి గాయలయ్యాయి. ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపిన వివరాల ప్రకారం, నిజామాబాద్ నగరంలో ఓ ప్రయివేట్ ఆస్పత్రి లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న ఈరబాయి తన సొంత ఊరు కాల్పోల్ తండా లో జరిగే తీజ్ పండుగకు స్కూటీపై వెళ్తుంది. భైరపూర్ పోచమ్మ తాండకు చెందిన బానోత్ మంగూరాం ద్విచక్ర వాహనం పై ఎదురుగా వేగంగా వచ్చి ఆమె వాహనాన్ని డీ కొట్టాడు. ఈ ఘటనలో ఈరాబాయి కాలికి గాయం కాగా చికిత్స కోసం అస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

## ఘనంగా గంగమ్మ గుడి నాలుగవ వార్షికోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని సోమవారం రోజు గంగపుత్ర సంఘ కమిటీ సభ్యులు ఆధ్వ ర్యంలో గంగమ్మ గుడి నాలుగవ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చినారు. ఉదయం ప్రత్యేక పూజా కార్యక్ర మాలు పంచామృత అభిషేకం హారతి భక్తులకు ప్రసా వితరణ నిర్వహించడం జరిగిందని ఆలయ పూజారి నరసింహ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు మనోహ ర్,సెక్రెటరీ వాడి రాజు, పెద్దమనుషులు గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ విడుదల చేయాలి

**- జిల్లా అధ్యక్షుడు నాగం సురేందర్**

**సూర్యఎల్లారెడ్డి**



రేషన్ డీలర్లకు 5 నెలల కమిషన్ విడుదల చేయాలని సోమవారం రేషన్ డీలర్లు జిల్లా అధ్యక్షుడు నాగం సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థసింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల కమిషన్ ఇంకా విడుదల కాలేదని దీనివల్ల డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు తమ కమిషన్ను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ ను ఒకేసారి ఇవ్వాలని అదేవిధంగా డీలర్లకు నెలకు 5వేల వేతనం క్వింటాలకు మూడు వందల రూపాయల కమిషన్ ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన కోచింగ్ క్యాంప్ కార్యక్రమం

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం ఆదేశాలతో, నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘం సౌజన్యంతో, భూదేవి ఇండోర్ స్టేడియం ముప్కల్ నందు నిర్వహి ంచుకుంటున్నటువంటి శాతవాహన సైనిక్ కబడ్డీ టీం కోచింగ్ క్యాంప్ సోమవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్ర మానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు తమదైన శైలిలో ఆటల గురించి గెలుపోవటం ల గురించి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రజనీకాంత్ మాట్లాడుతూ క్యాంపు నిర్వహించిన నిర్వాహకులకు , ఆటగా ళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రెసిడెంట్ రమేష్ , అధ్యక్షుడు అంజయ్య,ముప్కాల్ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్, డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, గంగారం, టి సాయన్న,సంజీవ్ తమస్, శ్రీకాంత్, భూమేష్,అన్ని జిల్లా కమిటీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆంధ్యాల లింగయ్య, కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి తెలిపారు. కబడ్డీ సంఘం ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు,ముప్కల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులకు.పాల్గొన్నారు.

# చావుకు వెళ్తే మృతదేహంతో ఫోటో దిగి పెట్టాలట

**- కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా - కామారెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వింత పోకడ**
**- తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అధికారుల వేధింపులు తట్టుకోలేకపోతున్నామని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. బంధువులు చనిపోయినా అధికారులను సెలవు అడిగితే చావులో శవంతో ఫోటో దిగి పంపాలని అడుగుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆశా వర్కర్లు కలెక్టరేట్?ను ముట్టడించారు. దాంతో కలెక్టరేట్ వద్ద బారికేడ్లు పెట్టి ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. జిల్లాలో వైద్యాధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని, తమపై వారికి కాకుండా తమకు పనులు చెబుతున్నారని వాపోయారు. అధికారుల పర్యటనల సమయంలో రాత్రి వరకు ఉండాల్సి వస్తోందని, ఒకవేళ ఉండకపోతే మెమోలు



ఇవ్వడానికి సిద్ధంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**జాబ్ చార్ట్ ఒకటి.. పనిచేసేది ఒకటి..**

అధికారుల పర్యటన సమయంలో ఏఎన్ఎంలు (ANM) ఉండడం లేదని, తమనే టార్గెట్ చేస్తున్నారని వాపోయారు. డెలివరీల సమయంలో ఆస్పత్రికి వెళ్తే రెండురోజుల పాటు అక్కడే ఉండాల్సి వస్తుందన్నారు. తమకు ఉన్న జాబ్ చార్ట్ ఒకటని, చేసే విధులు వేరని పేర్కొన్నారు. ఆదివారం కూడా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు సబ్ సెంటర్లలో డ్యూటీలు వేస్తున్నారని, సబ్ సెంటర్కు వెళ్తే గ్రామాల్లో ప్రజల బాధలు ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. రెండు నెలల నుంచి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు.

**2వ తేదీనుంచి సహాయ నిరాకరణ..**

వచ్చేనెల 1వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించకుంటే 2వ తేదీ నుంచి సహాయ నిరాకరణ చేస్తామని హెచ్చరించారు. సుమారు గంట తర్వాత ఇన్చార్జి డిప్యూటీ డీఎంహెచ్?వో సంధ్య ఆశాల వద్దకు చేరుకుని వారి సమస్యలు నోట్ చేసుకున్నారు. ఆదివారం డ్యూటీలు మెడికల్ ఆఫీసర్లకు మాత్రమే ఇచ్చామని, ఆశలకు కాదన్నారు. డెలివరీల కోసం వెళ్లినప్పుడు ఆస్పత్రిలో ఉండడానికి ఒక గదిని ఏర్పాటు చేయాలనే విషయమై మాట్లాడతామ న్నారు. దీంతో ఆశా కార్యకర్తలు ఆందోళన విరమించారు.

## మంజీరా లో చిక్కుకున్న గొర్ల కాపరులు

**- క్షేమంగా ఒడ్డుకు చేర్చిన అధికారులు**

**సూర్య, నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువ భాగంలో మహమ్మద్ నగర్ మండలంలోని మగ్దుంపూర్ గ్రామ శివారులో మంజీరా నదిలో సోమవారం ఇద్దరు గొర్లు, మేకల కాపరులు, గొర్లు మేకలతో సహా చిక్కుకున్నారు. సమాచారం తెలుసుకున్న అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు రెండు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను నిలిపివేశారు. నీటి విడుదలను నిలిపివేసి సహాయక చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, నీటిపారుదల శాఖ సిబ్బందితో కలిసి నీటిలో చిక్కుకున్న గొర్ల కాపరులు అస్గర్ పాషా,, బండారి రాములుతో పాటు మేకలు గొర్లను కాపాడి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. గొర్ల కాపరులు, మేకలు గొర్రెలను కాపాడేందుకు కృషి చేసిన అధికారులకు, గొర్ల కాపరులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు రెండు వరద గేట్ల ద్వారా నీటి విడుదలను ప్రారంభించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతూ ఉండటంతో పశువుల కాపరులు,, మేకలు గొర్ల కాపరులు రైతులు ఎవరు కూడా మంజీరా లోకి వెళ్ళవద్దు అని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విఠల్ రెడ్డి, మహమ్మద్ నగర్ తహసిల్దార్ సవాయిసింగ్, నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్, లతో పాటు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ

**సూర్య, మోర్తాడ్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ ఆధ్వర్యంలో ఎనర్జీ డ్రింక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షు లు పబ్బ సంజీవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ ను అందజే యడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, భవిష్యత్తులో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని సూచించారు. అలాగే క్రీడల పై కూడా పట్టు సాధించి, ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు పేరు తెచ్చి పెట్టాలన్నారు. చిన్ననాటి నుండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. అప్పుడే సమాజంలో పేరు ప్రఖ్యాతలు సాధించడమే కాకుండా తమ బంగా రు భవిష్యత్తుకు బాటలు వేసిన వాళ్ళు అవుతారన్నారు. ప్రతి విద్యార్థిలో పట్టుదల, శ్రద్ధ, ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి అవకాశం ఉంటు ందన్నారు. ఇప్పటినుండి ఒక టార్గెట్ పెట్టుకొని, నేను సాధించగలను అనే లక్ష్యంతో ముందుకు వెళితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. అప్పుడు తల్లిద ండ్రులు ఆశించిన, కోరుకున్న కలను నిజం చేసిన వారవుతారన్నారు.

**గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన**

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగ 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగాహన కార్యక్రమాలు TGPCB నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 102 ఫిర్యాదులు

**సూర్య, ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 102 ఫిర్యాదులు అందాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదుల ను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నూతన బస్టాండ్ నిర్మించాలి

**సూర్య, బాన్సువాడరూరల్**

బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థలో చేరుకున్నం దున నూతన భవనాన్ని నిర్మించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలని సోమవారం డిపో మేనేజర్ సరితా దేవికి బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరిందని,పాత భవనాన్ని కూల్చివేసి నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని కోరారు. బాన్సువాడ బస్టాండుకు ప్రయాణికుల రద్దీ ఎక్కువ కావడంతో బస్టాండ్ లో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బాన్సువాడ పట్టణ శివారులో మరో నూతన బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించా లని కోరారు. బస్టాండుకు మరమ్మతులు చేపడుతున్నామని త్వరలో పూర్తి అవుతాయని డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి రాజు, గజ్జల మహేష్, రామకృష్ణ,కొండని గంగారం,నాగరాజు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**సూర్య, వేల్పూర్**

లక్కోర గ్రామానికి జాతీయ ఆరోగ్య పథకం ద్వారా 20 లక్షల రూపాయలు విలువ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు కాగా ఇట్టి పనులను వేల్పూర్ తాహసిల్దార్ శ్రీకాంత్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రమేష్ మాట్లాడుతూ ప్రజలకు వైద్యం మరింత చేరువయ్యేలా ఈ కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని అన్నారు. లక్కోర గ్రామానికి ప్రజలు మంజూర అయినందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్ర మంలో మండల వైద్యాధికారిని వీణ, మండలాభివృద్ధి అధికారి బాలకిషన్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాధ్యులు భాగ్య, ఇంజనీరు శ్రీనివాస్, పంచా యతీ కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆత్మరామ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీధర్, వేల్పూర్ పిఎసిఎస్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, మండల బీసీ అధ్యక్షులు రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి బీఆర్ ఎస్ నేతల ప్రత్యేక పూజలు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

పోచారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి సోమ వారం మండల మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు భారీగా కురిసి పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండినందున మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి తమ మొక్కును తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురిసి ప్రాజెక్టు నిండాలని జూన్ మాసంలో మనోహర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్టు నిండాలని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయడం, వర్షాలు కురిసి ప్రాజెక్టు నిండిన అనంతరం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. దీనిలో భాగంగానే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో ఆయన మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు దుర్గారెడ్డి, రాజిరెడ్డి, హన్మంత్ రెడ్డి, మోతే శ్రీనివాస్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ ,వంశీ కృష్ణ గౌడ్, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## అభిమాన నాయకుడు జన్మదినం సందర్భంగా భోజన పొట్లాలు అందజేసిన నాయకుడు

**సూర్య, బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు బీరుగొండ తన అభిమాన నాయకుడు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా పేదలకు భోజనం పొట్లాలను అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు. తమ అభిమాన నాయకుడు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలకు సేవ చేస్తూ తన రాజకీయ జీవితములో మరెన్నో పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎమ్మార్వో కు రేషన్ డీలర్ల వినతి పత్రం అందజేత

**సూర్య, రాజంపేట**

రాజంపేట మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం ఎమ్మార్వో జానకి కి వినతి పత్రం సమర్పించారు. గత ఐదు నెలలుగా తమ కమిషన్ రాకపోవడం వల్ల డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బాలరాజు రెడ్డి ఆధ్వర్యంలో, ముంతాజ్, నాయిని శ్రీనివాస్, దుర్గాప్రసాద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తమ సమస్యను వెంటనే పరిష్కరించి బకాయిలను విడుదల చేయాలని డీలర్లు విజ్ఞప్తి చేశారు.